అభివృద్ధిని గాలికొదిలి.. ప్రచార ఆర్భాటమా..?

రేవంత్‌రెడ్డి మూడు సార్లు గుట్టకు వచ్చి చేసిందేమీలేదు అభివృద్ధిపై ఎమ్మెల్యే బీర్ల శ్వేతపత్రం విడుదల చేయాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట, జూన్ 9: అభివృద్ధిని గాలికొదిలి ప్రచార ఆర్భాటానికే ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిమితమయ్యాడని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట దేవస్థానానికి మూడు సార్లు వచ్చి గుట్టకు ఒక్కరూపాయి కేటాయించకుండా పోతే ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నోరు ఎందుకు మెదపలేదో చెప్పాలన్నారు. రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ రూ. 1,200 కోట్ల ప్రభుత్వ ఖజానాతో యాదగిరిగుట్ట దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తే పెండింగ్‌లో ఉన్న ఐదు శాతం పనులు చేయలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విమానగోపురం స్వర్ణ మయం చేయాలని అప్పటి సీఎం కేసీఆర్ సంకల్పించడంతో పాటు కిలో బంగారు విరాళంగా ఇచ్చారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎంతో మంది నేతలు తమకు తోచిన విధంగా బంగారం, నగదు అందజేస్తే విమానగోపురం స్వర్ణమయమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు వీసం ఎత్తు బంగారాన్ని ఇవ్వలేదన్నారు. తామే చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్టకు ఇప్పటివరకు ప్రభుత్వం తరపున ఎంత ఖర్చు చేశారో చెప్పాలని హితవు పలికారు. తిరుమలాపూర్‌లో జరిగిన సభ కేవలం ప్రచార సభనేనని, అభివృద్ధి సభ కాదని ప్రజలు గమనించారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కొలనుపాక, కాల్వపల్లి హైలెవ్ బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం చేశారని అన్నారు. 18 నెలల పాలనలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాం డ్ చేశారు. మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంగానే తిరుమలాపూర్ రేవంత్‌రెడ్డి సభ కనిపించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కొండపైన చింతపండు దొంగతనం లో బాధ్యులను పట్టుకునే పరిస్థితిలేదన్నారు. పైన్ మెన్ కమిటీ అని కాలయాపన చేస్తూ దొంగలకు అండగా నిలస్తున్నారని మండిపడ్డారు. పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి మాట్లాడుతూ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమేందర్‌గౌడ్, బందారపు భిక్షపతి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు.

ఇవిగో జీవో కాపీలు చర్చకు సిద్ధమా

మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ

మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ

బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలోనే యాదగిరిగుట్టకు వైద్య కళాశాల మంజూరైనట్లు తమ వద్ద జీవో కాపీలున్నాయని, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్యారెడ్డి చర్చకు సిద్ధం కావాలని మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ సవాల్ విసిరారు. జీవో కాపీలుంటే చర్చకు రావాలన్న ఆమె సవాల్‌కు సిద్ధమేనని ఎక్కడికి రావాలో చెప్పాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యారెడ్డి ఆలోచించి మాట్లాడాలన్నారు.

గంధమల్ల ప్రాజెక్టును శంకుస్థాపనతో సరిపడితే ఊర్కోం

పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి

మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపనలు చేసి సరిపడితే చూస్తూ ఊర్కోమని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి హెచ్చరించారు. గతంలో శంకుస్థాపనలు చేసిన పనులకే తిరిగి శంకుస్థాపనలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి పరువుతీశారని అన్నారు. గంధమల్ల జలాశయం నిర్మాణం గత ప్రభుత్వంలోనే నిర్ణయించడమే కాకుండా 1.48 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణ పనులను సైతం ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య, బీఆర్ఎస్ బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడే మహేందర్, నాయకులు కల్వకొలను సతీశ్ భట్, కొల లింగం, కొన్యాల నర్సింహారెడ్డి, ఎండీ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

సమస్యలు పెండింగ్‌లో పెట్టొద్దు

అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

భువనగిరికలెక్టరేట్, జూన్ 9 : ప్రజావాణి సమస్యలపై అలసత్వం వహించొద్దని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. ప్రజావాణిలో భాగంగా 41అర్జీలు వచ్చాయన్నారు. అందులో రెవెన్యూశాఖకు 28, జిల్లా పరిషత్‌కు 4, మున్సిపాలిటీలకు 3, జిల్లా పంచాయతీ శాఖకు 2, హౌసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పశు వైద్య శాఖ, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన రిలే దీక్ష

యాదగిరిగుట్ట: మల్లాపురంలో దీక్ష చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం నాయకులు

యాదగిరిగుట్ట, జూన్ 9 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో మల్లాపురం గ్రామానికి మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలను అదే గ్రామంలో ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్ష సోమవారం రెండో రోజుకు చేరింది.

యువజన, విద్యార్థి నాయకులు దీక్షలో పాల్గొని వెంటనే ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పందించాలని డిమాండ్ చేశారు. మా వైద్యకళాశాల మాకే అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో వైద్య కళాశాల నెలకొల్పే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఒగ్గు మల్లేశ్, కర్రె చంద్రశేఖర్, దుద్దురు సిద్ధులు, ఇండ్ల ప్రసాద్, నర్సింహులు, ఇమాన్, రాజు, శ్రీధర్, మధు, వెంకటేశ్, రామదాసు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సునీతామహేందర్‌రెడ్డిని విమర్శించే హక్కులేదు

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్

రాజాపేట, జూన్ 9 ః పాలన చేతకాని దద్దమ్మలైన కాంగ్రెసోళ్లు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి విమర్శించే నైతిక హక్కు లేదని, వారు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలని లేని పక్షంలో ప్రజలే వారిపై తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు. సంస్కారం లేకుండా మాట్లాడటం మానుకుని మానవతా విలువలతో కూడిన మాటలు మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ నాయకులు కళ్లులేని కబోదులని అవి తెరిచి చూస్తే గత పదేండ్లుగా ఆలేరులో జరిగిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఇచ్చిన 420 హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సోయిలేని కాంగ్రెస్ నాయకులు ఒక్క మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి మిగతా హామీలన్నీ తుంగలో తొక్కారన్నారు. గంధ మల్ల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగమేనని, అలాంటి ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మంజూరయిందని, యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల సైతం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రత్యేక కృషితో మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ మంజూరు చేశారని గుర్తు చేశారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులకు అప్పట్లోనే అట్టహాసంగా శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఆర్ఎస్ నాయకుల సహనాన్ని పరీక్షించొద్దని, వాళ్లు కన్నెర్ర చేస్తే గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తిరిగే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు గోపగాని బాలమణీయాదగిరి గౌడ్, చింతలపూరి వెంకటరామిరెడ్డి, సందిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, మేక వెంకటేశ్వర్‌రెడ్డి, మరల నాగరాజు, బేడుద వీరేశం, బిళ్లకుదురు రాజు, గొడుగు రాజు, గజ్జల రాజు, బోగా హరినాథ్, లక్ష్మణ్ నాయక్, ఉప్పలయ్య గౌడ్, ఉల్లిరమేశ్, సోమలింగం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పాత పనులకే కొత్త ప్రారంభోత్సవాలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్

ఆలేరురూరల్, జూన్ 9 : గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులపై కొత్త శిలాఫలకాలు వేసి కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపనలతో ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. కొలనుపాకలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గతంలో శంకుస్థాపన చేయగా మళ్లీ ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇటీవల శంకుస్థాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. గతంలో తొమ్మిది కులసంఘాలకు సొంతభవనాల నిర్మాణానికి ప్రారంభోత్సవం చేయగా వాటిని రద్దుచేయడం అవివేకమన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఆలేరుకు వస్తే దాన్ని తుర్కపల్లికి మళ్లించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జంగ స్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేశ్‌గౌడ్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షులు మామిడాల భానుచందర్, నాయకులు బైరి కాలేందర్‌గౌడ్, ఏదునూరి భాస్కర్, దూసరి గణేశ్ తదితరులున్నారు.

మెడికల్ కాలేజీ మంజూరు జీవో కాపీని చూపిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుమలేశ్

మాజీ ఎమ్మెల్యే సునీతపై అనుచిత వ్యాఖ్యలు హేయమైన చర్య

తుర్కపల్లి, జూన్ 9: మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల కాంగ్రెస్ నాయకులు తమస్థాయిని మరచి మాజీ ఎమ్మెల్యే సునీతపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దూషించడం తగదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులో పెట్టుకోవాల్సిన బాధ్యత బీర్ల ఐలయ్యదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణను అగ్రస్థానంలో నిలబెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కాకముందే రాష్ట్రాన్ని దివాలాతీశారని ప్రస్తుతం రాష్ట్రంలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇకనైన కాంగ్రెస్ నాయకులు మాటలు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే వారిని ఊర్లల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలోబీఆర్ఎస్ సోషల్‌మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు భూక్యా రవీందర్, హరినాయక్, రాజేశ్, భాస్కర్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు ఇమ్మడి మల్లప్ప, భాస్కర్, కనకరాజు, లచ్చిరాం, రమేశ్, రఘు తదితరులున్నారు.

తుర్కపల్లిలో మాట్లాడుతున్న పరమేశ్

జైనదేవాలయాన్ని సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు

కొలనుపాక జైనదేవాలయంలో ట్రైనీ ఐపీఎస్ అధికారులు

ఆలేరురూరల్, జూన్ 9 : తెలంగాణకు చెందిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు సోమవారం మండలంలోని కొలనుపాక జైనదేవాలయాన్ని సందర్శించారు.

ఆలయంలో కొలువైన మహవీరుడు, వృషభదేవ్, నేమినాథ్‌లకు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ దర్శన్‌లో భాగంగా జైనదేవాలయాన్ని సందర్శించామని ట్రైనీ ఐపీఎస్ అధికారులు ప్రణీత్‌కుమార్, సలోమీ తెలిపారు. వారి వెంట భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, డీటీ ప్రదీప్, ఆర్ఐ పూర్ణచందర్ తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

శివరాజ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న గౌడసంఘం నాయకులు

భువనగిరికలెక్టరేట్, జూన్ 9 : గౌడ కుల స్తుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, నాగిరెడ్డిపల్లి మాజీసర్పంచ్ పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని వీరవెల్లి గౌడసంఘం సభ్యుల ఆహ్వానం మేరకు కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేపట్టి మాట్లాడారు. ఆలయం అన్ని హంగులతో రూపుదిద్దుకోవడం సంతోషకరమన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సీసీ రోడ్డు, భక్తుల సౌకర్యార్థం గదుల నిర్మాణాలకు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. వివిధ గ్రామాల మాజీసర్పంచ్ వలందాసు ఆదినారాయణ, నానం పద్మాకృష్ణాగౌడ్, వీరవెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీను, రేగు ముత్తయ్య, గౌడ సంఘం అధ్యక్షులు సురువు కృష్ణగౌడ్, పెద్దగౌడ్ దంతూరి జగదీశ్, చిన్నగౌడ్, స్వామిగౌడ్, తీగల వెంకటేశ్‌గౌడ్, తీగల సోమయ్యగౌడ్, మల్లెల తిరుపతిగౌడ్, తీగల సోమరాజ్‌గౌడ్, నల్లమాసు శేఖర్‌గౌడ్, నల్లమాసు కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

సంస్థాన్ నారాయణపురం, జూన్ 9: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన ఎర్ర పరమేశ్ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న చలమల్ల కృష్ణారెడ్డి సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి పరమేష్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర పరమేశ్ చిన్నారుల బాధ్యతను పూర్తిగా తానే తీసుకుంటానని ఉన్నత చదువులు చదివిస్తానని రూ.1 లక్ష సాయం అందిస్తానని తెలిపారు. తక్షణ సాయంగా రూ .10 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

భువనగిరి పార్లమెంట్ బీ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్

భూదాన్‌పోచంపల్లి, జూన్ 9 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని భువనగిరి పార్లమెంట్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్‌యాదవ్ అన్నారు. సోమవారం ఇంద్రియాలలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భ్రమరాంబిక సమేత మల్లికార్జున సహిత శివలింగ, రేణుకాఎల్లమ్మ, నందీశ్వర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బండి కృష్ణాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నోము ల మాధవరెడ్డి, నాయకులు బత్తుల శ్రీశైలంగౌడ్, ఈశ్వరమ్మ, పావిరా ల మహేందర్, పావిరాల శ్రీశైలం, మల్లేశ, కనమోని దానయ్య, యాదవ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో రెండు దూడలు మృతి

భువనగిరికలెక్టరేట్, జూన్ 9 : కుక్కల దాడిలో రెండు దూడలు మృతిచెందిన ఘటన పట్టణ పరిధిలోని రాయగిరిలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మచ్చ వెంకటేశ్ దూడలను కుక్కలు ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో రెండు దూడలు అక్కడికక్కడే మృతిచెందాయి. కుక్కల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

బొమ్మలరామారం, జూన్ 9 : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణలక్ష్మి ,షాదీముబారక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమావేశం సోమవారం జరిగింది. ఆనంతరం 163 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను, 445 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీవో రాజాత్రివిక్రమ్‌రావు, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేశ్, పంచాయతీ కార్యదర్శులు,ప్రజలు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న వంట కార్మికులు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట వంట కార్మికుల నిరసన

భువనగిరికలెక్టరేట్, జూన్ 9 : పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిరసన తెలిపి కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభానికి రెండు రోజులే ఉందని, వంట కార్మికులకు గత సంవత్సరం వంట బిల్లులు, వేతనాలు, కోడి గుడ్ల బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయని మరి ఇప్పుడు వంటలు ఎలా చేయాలో అధికారులు ఆలోచన చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులు పాఠశాలలు ప్రారంభానికి ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్‌బేగం, నాయకులు అనసూర్య, పారిజాత, స్వేత, పూర్ణమ, రమ, లక్ష్మమ్మ, రమ, వరలక్ష్మి, రత్న, జాన్సీ, రూప, మున్ని, లక్ష్మి, రేణుక, వెంకటమ్మ, పారిజాత, పుష్ప, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళ మృతి

వలిగొండ, జూన్ 9: పాముకాటుతో మహిళ మృతి చెందిన ఘటన గుర్నాథ్‌పల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్నాథ్‌పల్లికి చెందిన తోట జయమ్మ (65) ఆదివారం రాత్రి ఇంటి ముందు నిద్రిస్తుండగా కాలుకు పాము కర్చినట్లుగా గుర్తించి బాధిత మహిళను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

వలిగొండ, జూన్ 9 : లారీ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన ముద్దాపురంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముద్దాపురం గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి(55) ఆదివారం తొర్రూరు నుంచి వలిగొండ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా లారీ వెనుక నుంచి వచ్చి ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి

మోత్కూరు, జూన్ 9: భూ భారతి ప్రయోజనంగా ఉందని రైతులు వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ జ్యోతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి 103 దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తునూ పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఉప తహసీల్దార్ ఉపేందర్, ఆర్ఐ జే సుమన్ , సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

ఒరిజినల్ స్టడి సర్టిఫికేట్స్ పోయినవి
సిరిసాల సుజాత, D/o. మల్లయ్య, R/o.జంగాలవారిగూడెం, H/o.గుంటిపల్లి, నిడమనూరు (మం), నల్లగొండ (జి),TS నా యొక్క ఒరిజినల్ SSC Memo, Inter memo, B.Tech (OD, PC, CM) Bonafide సర్టిఫికేట్స్ మరియు TC's, Passport జంగాలవారి గూడెం నుండి నిడమనూరుకు బైక్‌పైన ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినవారు సంప్ర॥9440734853.
NLG

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగ